
కొత్తపల్లి: చెరువులో నిమజ్జనం చేస్తున్న భారీ వినాయకుడు

గంగమ్మ ఒడికి గణపయ్య

నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు.. శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లా వ్యాప్తంగా లంబోదరుడిని ప్రత్యేక వాహనాల్లో ఆసీనులను చేసి.. డప్పుచప్పుళ్లు.. యువత నృత్యాల మధ్య ఆనందోత్సాహాలతో ఊరూవాడా శోభాయాత్ర నిర్వహించారు. వినాయకా.. ఇక వీడ్కోలు.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా.. అంటూ చిన్నా పెద్ద తేడా లేకుండా వేడుకున్నారు. అనంతరం సమీపంలోని జలాశయాల్లో నిమజ్జనంచేశారు. నగరంతో పాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

– కరీంనగర్/విద్యానగర్/కొత్తపల్లి/కరీంనగర్ రూరల్/ కరీంనగర్ కల్చరల్




బొమ్మకల్‌లో గణేశ్ నిమజ్జనం


కరీంనగర్ సిటీలో వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్


కరీంనగర్ టవర్‌సర్కిల్‌లో విద్యార్థినుల నృత్యాలు


తీగలగుట్టపల్లిలో..


నిమజ్జనానికి తరలివస్తున్న గణేశుడితో విద్యార్థులు


అచీవర్స్ పాఠశాలలో..


మొగ్దుంపూర్‌లో..


మానేరు పాఠశాలలో వినాయక నిమజ్జనం


వేలం లడ్డూతో కుటుంబం


వేలం పాటలో లడ్డూ దక్కించుకున్న సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి


బ్లూబెల్స్ పాఠశాలలో..


నగునూరులో..


గాయత్రీనగర్‌లో..


తెలంగాణ చౌక్: శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువతులు


కొత్తపల్లి: శుభంగార్డెన్స్‌లో వినాయకుడి ఎదుట మహిళలు


కొత్తపల్లి: విజన్ వినాయకుడి నిమజ్జనం


కొత్తపల్లి: శోభాయాత్రలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి


కోతిరాంపూర్: వరసిద్ధి వినాయకకాలనీలో మహిళల పూజలు


విద్యానగర్: వినాయకుడితో ఓ అపార్ట్‌మెంట్ ఎదుట మహిళలు


కొత్తపల్లి: పూజలు చేస్తున్న బాపూజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు పొన్నం సత్యం


గణేశ్‌నగర్: టీఎన్‌జీవోస్ వినాయకుడి వద్ద హారతితో మహిళలు

క్లుప్తంగా

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



కరీంనగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ దాగిల్ల దయానంద్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఫిలిం భవన్‌లో జరిగిన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దేశంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని కోరారు. మహనీయుల కలలను నిజం చేయడానికి అందరూ కష్టపడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకన్న, మాతంగి అశోక్, జిల్లా ఇన్‌చార్జి అక్కి బాలకిషన్, జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలు



కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్ అర్బన్ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో నేటి నుంచి మూడు రోజుల పాటు అర్బన్ కబడ్డీ క్రీడా పోటీలు జరుగనున్నట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పోటీలను సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. అర్బన్ పరిధిలో 70కిపైగా పాఠశాలల నుంచి 2వేలకు పైగా క్రీడాకారులు హాజరుకానున్నట్లు తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో 6, 7న బాలురకు, 8న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి శంకరయ్య, పాఠశాల సూపర్‌వైజర్ రవీందర్ గౌడ్, పీడీ, పీఈటీలు అర్జున్, సిలివేరి మహేందర్, స్వామి పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే పెరిగిన బెనిఫిట్స్



కరీంనగర్: ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు. శుక్రవారం బద్దంరెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు గందె కొమురయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదంలో మరణించిన వారికి రూ.పది లక్షలు సహజ మరణానికి రూ.రెండు లక్షలు అందనున్నాయని, కార్మికులు ఐక్యంగా డిమాండ్లు సాధించుకోవాలన్నారు. జిల్లాలోని అన్నిరంగాల కార్మికులతో నెలకోసారి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రేగుల కుమార్, కసిబోజుల సంతోష్‌చారి, జిల్లా కోశాధికారి గోదారి లక్ష్మణ్, పుట్ట మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

గణపతి హోమం



కరీంనగర్‌కల్చరల్: భగత్‌నగర్‌లోని అయ్యప్పఆలయంలో శుక్రవారం ఓనం పండుగ సందర్భంగా ఉదయం స్వామివారికి పలపంచామృతాలతో అభిషేకం, గణపతి హోమం, సాయంత్రం పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనిల్‌కుమార్, ఈవో కాంతారెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



కరీంనగర్‌రూరల్: బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్‌మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ బబితా విశ్వనాధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది.

గురుబ్రహ్మ అవార్డు అందజేత


అవార్డు అందుకుంటున్న శ్రీకర్

కరీంనగర్: అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకర్‌కు ప్రతిష్టాత్మకమైన గురుబ్రహ్మ అవార్డు లభించింది. ఎస్ఆర్ఎఫ్ నిర్వహించిన ఒలింపియాడ్ టెస్ట్‌లో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డా. జయప్రకాశ్ నారాయణ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకర్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఈ ప్రసాద్ రావు డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు, వీయుఎం ప్రసాద్, రష్మిత, టి. యస్.వి రమణ, రాకేశ్, హన్మంతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రవక్త చూపిన బాటలో నడవాలి


మాట్లాడుతున్న మౌలానా సాధిఖ్ రజ్వీ

కరీంనగర్‌కల్చరల్: మహమ్మద్ ప్రవక్త జీవితం అనుసరణీయమని, ప్రవక్త చూపిన బాటలో ప్రతీ ఒక్కరు నడవాలని ముంబై నుంచి వచ్చిన మౌలానా సాధిఖ్ రజ్వీ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని రాజీవ్ చౌక్‌లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మిలాన్ ఉన్ నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. ఈ సందర్భంగా మౌలానా సాధిక్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసకాకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కులమతాలకతీతంగా తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షాయూసఫోద్దీన్ ఖాద్రి రియాజ్, మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి తదితరులున్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



కరీంనగర్‌టౌన్: నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ బీజేపీ నేతలు ప్రధని మోదీ, కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ చిత్రపటాలకు శుక్రవారం జ్యోతినగర్‌లో క్షీరాభిషేకం చేశారు. పశ్చిమజోన్ కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి ప్రసాద్, జాన పట్ల స్వామి, రాగి సత్యనారాయణ, ఎన్నం ప్రకాశ్, శనకొండ వాసు, రేరెడ్డి శ్రీనివాస్, సిద్ధి సంపత్, పర్వతం మల్లేశం, ఉప్పరపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం



కొత్తపల్లి: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రేకుర్తి సాన్వీ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాల అధ్యాపకులను శుక్రవారం కళాశాల చైర్మన్ పురంశెట్టి మునీందర్ శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఉపాధ్యాయుడు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ కోదండరాం బర్త్‌డే వేడుకలు

కరీంనగర్: తెలంగాణ ఉద్యమ ఫోరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ కోదండరాం బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. సంఘ కార్యాలయంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో సబ్బండ వర్గాలను ఏకంచేసిన గొప్ప ఉద్యమకారుడు కోదండరాం అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రసన్న, రమేశ్, భాగ్యలక్ష్మి, శారద, వినోద్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, షబ్బీర్‌అలీ, కనుకలక్ష్మి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.